■ మీకు తెలుసా?

## పింఛన్లు

**బీజేపీ పాలిత గుజరాత్‌లో ..**
వృద్ధులకు : రూ.1000
వితంతువులకు : రూ.1,250
దివ్యాంగులకు : రూ.1000
- 80 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉంటేనే ఇస్తారు
- 18 ఏండ్ల లోపు వారికి, 80 ఏండ్లు దాటిన వారికి ఇవ్వరు

**కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో**
వృద్ధులకు : రూ.1,200
వితంతువులు, దివ్యాంగులకు : రూ.800

**కాంగ్రెస్ పాలిత ఛత్తీస్‌గఢ్‌లో**
వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు : రూ.500

**తెలంగాణలో..**
**కేసీఆర్ ప్రభుత్వం రాకముందు**
వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు : రూ.200
**కేసీఆర్ ప్రభుత్వం ఇప్పుడు ఇస్తున్నది**
వృద్ధులు, వితంతువులకు : రూ.2,016
దివ్యాంగులకు : రూ.4,016
ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, కల్లుగీత, నేత కార్మికులు, బోదకాలు, కిడ్నీ వ్యాధిగ్రస్తులు, ఎయిడ్స్ బాధితులు, వృద్ధ కళాకారులకు : రూ.2,016

## చరిత్రలో భాగమవుదాం

ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కలిసి నడిచాం.. స్వప్నం సాకారమైంది

తొలి ముఖ్యమంత్రిగా పట్టం కట్టాం.. బంగారు తెలంగాణకు బాట పడింది

మలిసారి పగ్గాలు చేతికిచ్చాం.. ప్రపంచం దృష్టి మనవైపు మళ్లింది

మూడోసారి మద్దతు తెలుపుదాం.. 'హ్యాట్రిక్ సీఎం కేసీఆర్' చరిత్రలో భాగమవుదాం

-ఆన

■ పబ్లిక్ వాయిస్



## దొందూ దొందే !

***ఓటరు:*** పార్టీ ఎందుకు మారారు?
***రాజగోపాల్‌రెడ్డి:*** కేసీఆర్‌ను గద్దె దించడానికి. కాంగ్రెస్ వల్లే అది సాధ్యం.

***ఓటరు:*** అప్పట్లో బీజేపీలో చేరేటప్పుడు బీజేపీ వల్లే సాధ్యం అన్నట్టున్నారు.
***రాజగోపాల్‌రెడ్డి:*** తెలంగాణలో ఇప్పుడు బీజేపీ పడిపోయింది.

***ఓటరు:*** ఇప్పుడు మీరు కాంగ్రెస్‌ను పడగొడుతారా? అయినా మీరు చేరాకే కమలం వాడిపోయినట్టుంది.
***రాజగోపాల్‌రెడ్డి:*** ఆ.. అది!

***ఓటరు:*** బీజేపీని ఎందుకు వీడినట్టో?
***రాజగోపాల్‌రెడ్డి:*** అవినీతిపై చర్యలు తీసుకోలే. అందుకే.

***ఓటరు:*** ఎవరి అవినీతిపై? ఓటుకు నోటు రేవంత్‌పైనా? బీజేపీలో చేరేటప్పుడు మీరు తీసుకున్నారే.. 18 వేల కోట్ల కాంట్రాక్టు. దానిపైనా? లేదా ఈమధ్య రేవంత్ పుచ్చుకుంటున్న నోటుకు సీటుపైనా?
***రాజగోపాల్‌రెడ్డి:*** ఆ.. అది.. అది!

***ఓటరు:*** అప్పట్లో మీరు, రేవంత్ పొట్టుపొట్టు తిట్టుకున్నరు కదా?
***రాజగోపాల్‌రెడ్డి:*** నేనూ రేవంత్ ఏమైనా పాలోళ్లమా? పగోళ్లమా? మాకు గట్టు పంచాయితీలు ఉన్నయా? అయినా ఈరోజు పీసీసీ పదవిలో రేవంత్ ఉన్నడు. రేపు ఇంకొకళ్లు ఉంటరు.

***ఓటరు:*** రేవంత్‌ను దించేస్తానని ఇన్‌డైరెక్ట్‌గా చెబుతున్నారా? కోట్లు ఇచ్చి రేవంత్ పీసీసీ పదవి తెచ్చుకున్నడని విమర్శించారు. ఇంతకీ మునుగోడు సీటు కోసం మీరెంత ఇచ్చారు?
***రాజగోపాల్‌రెడ్డి:*** అటువంటిదేం లేదు. మేం మేం ఒకటే.

***ఓటరు:*** అవును మీరు మీరు ఒకటే. 18 వేల కోట్ల కాంట్రాక్టు తీసుకొని పార్టీ మారిన కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి, కోట్లు తీసుకొని సీట్లు ఇస్తున్న రేవంత్‌రెడ్డి ఒక్కటేనని ప్రజలూ అనుకుంటున్నరు.

-మాలోతు సురేష్

# అమెజాన్ కన్నా ఘనం..

బిగ్ స్టోరీ

# తెలంగాణ వనం

**తొమ్మిదేండ్ల పాలనలో సీఎం కేసీఆర్ ఏం చేసిండు?**
కరెంటు ఇచ్చిండు
ప్రాజెక్టులు కట్టి నీళ్ల గోస తీర్చిండు
ఎవుసాన్ని పండుగగా మార్చిండు
సంక్షేమ పథకాలు అమలుజేసిండు..
**అంతేనా?? కానేకాదు..**



తెలంగాణ గడ్డమీద అక్షరాలా రూ.211 లక్షల కోట్ల సంపదను భూమి నుంచి పుట్టించిండు.

ఇది మేం చెప్పున్న మాట కాదు.. సాక్షాత్తూ సుప్రీంకోర్టు చెప్పిన గణాంకాలే..

ఐక్యరాజ్యసమితి, నీతి ఆయోగ్ మాత్రమే కాదు.. యావత్ ప్రపంచ దేశాలు ఓ ఆదర్శ ప్రాజెక్టు, ఆచరణకు అన్ని విధాలుగా అర్హమైనదిగా ప్రశంసిస్తున్న 'హరితహారం' కార్యక్రమం గురించే ఇదంతా!

పుట్టిన గడ్డను, ప్రజలను రక్షించే వాడిని 'నాయకుడు' అంటారు.

భవిష్యత్తు తరాలు పది కాలాలపాటు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకోవడమే కాదు..

దాని కోసం ఆచరణాత్మక కార్యక్రమాన్ని ఆత్మసాక్షిగా, త్రికరణశుద్ధితో నిర్వహించేవాడిని ఏమంటారు?

**మహాత్ముడే కదా?!**

'హరితహారం'తో తెలంగాణలో స్వచ్ఛమైన వాతావరణాన్ని సృష్టించి, సమృద్ధిగా వానలు కురిసేలా చేసి, భూగర్భ జలాలను పెంచి.. భవిష్యత్తు తరాలకు లాభం చేకూర్చిన కేసీఆర్ మహాత్ముడు కాకపోతే, ఇంకెవరు??

'హరితహారం' భారతదేశ చరిత్రలో తెలంగాణ లిఖిస్తున్న ఆకుపచ్చని అధ్యాయం. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు, కాలుష్యాన్ని నివారించేందుకు, వానలు సమృద్ధిగా కురిసేందుకు, భూగర్భ జలాల మట్టాన్ని పెంచేందుకు, జనారణ్యంలోకి వస్తున్న కోతులు, ఇతర వన్య మృగాలను అడవుల్లోకి తిరిగి పంపించేందుకు మొక్కల పెంపకమే అసలైన విరుగుడు అని గుర్తించిన సీఎం కేసీఆర్.. 'హరితహారం' పేరిట 2015లో ఓ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారు. గడిచిన తొమ్మిదేండ్లలో ఏటా సగటున 32 కోట్ల మొక్కలను నాటి ఇప్పటివరకు ఏకంగా 283.71 కోట్ల మొక్కలను పెంచారు. ఇది ప్రపంచంలోనే రికార్డు.

... మజ్జిగపు శ్రీనివాస్‌రెడ్డి

- సీఎం కేసీఆర్ సంకల్పంతో రాష్ట్రంలో పెరిగిన పచ్చదనం
- అమెజాన్‌లో ఆరేండ్ల లక్ష్యం 7.3 కోట్ల మొక్కలు
- తెలంగాణలో తొమ్మిదేండ్లలో నాటిన మొక్కలు 283.71 కోట్లు
- సుప్రీం లెక్కల ప్రకారం.. వీటి విలువ రూ.211 లక్షల కోట్లు
- హరితహారాన్ని ఇప్పటికే ప్రశంసించిన ఐరాస, నీతి ఆయోగ్
- అమెజాన్ అడవుల్లోని కార్యక్రమంతో పోలిస్తే మరెంతో ముందు
- ప్రపంచంలో మూడో అతిపెద్ద మానవ ప్రయత్నంగా అభివర్ణన

### తెలివిమంతుడి పని ఇట్లా ఉంటది!

తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఫలితాన్ని పొందడం తెలివిమంతుల లక్షణం. సీఎం కేసీఆర్ సరిగ్గా అదే చేశారు. 'హరితహారం' నిర్వహణ కోసం ఇప్పటివరకు రూ.10,822 కోట్లు ఖర్చుచేయగా, దాని ద్వారా రూ.211 లక్షల కోట్ల ఫలితాన్ని ఆర్జించిపెట్టారు. ఢిల్లీలో కాలుష్యం తీవ్రత అంతకంతకూ పెరిగిపోవడంపై 2021లో సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ప్రస్తుత గణాంకాల ప్రకారం ఒక మొక్కను నాటితే రూ.74,500 సంపద సృష్టించినట్లేనని వెల్లడించింది. మొక్కల నుంచి విడుదలయ్యే ఆక్సిజన్, భూమిలో పోషకాల పెరుగుదల, వరదల నివారణ, వానలు ఇలా అన్నింటినీ పరిగణలోకి తీసుకొనే ఈ లెక్కగట్టినట్టు వెల్లడించింది. దీన్నిబట్టి గడిచిన తొమ్మిదేండ్లలో కేసీఆర్ సర్కారు.. 283.71 కోట్ల మొక్కలను పెంచారు. అంటే రూ.211 లక్షల కోట్ల సంపదను తెలంగాణకు అందించారు.

### హరితహారం భళా.. తొమ్మిదేండ్లలో ఇలా..

| | | | |
|---|---|---|---|
| మొత్తం పల్లె ప్రకృతి వనాలు 19,472 | ఏర్పాటైన విస్తీర్ణం 13,657 ఎకరాలు | మొత్తం బృహత్ పల్లె ప్రకృతి వనాలు 2,011 | ఏర్పాటైన విస్తీర్ణం 6,298 ఎకరాలు |
| నగరాల్లో అర్బన్ ఫారెస్టులు 109 | ఏర్పాటైన విస్తీర్ణం 75,740 ఎకరాలు | రహదారి వనాల పొడవు 1,00,691 కి.మీ. | కందకాల తవ్వకం 10,886 కిలోమీటర్లు |
| అటవీ పునరుద్ధరణ 13.44 లక్షల ఎకరాలు | పూర్తయిన ప్లాంటేషన్ 1.4 లక్షల ఎకరాలు | పల్లెల్లో పార్కులు ఏర్పాటైన ప్రాంతాలు 19 వేలు | ట్రీ పార్కుల ఏర్పాటు 2,700 |

### హరితహారంలో నాటిన మొక్కల వివరాలు..

| సంవత్సరం | నాటిన మొక్కలు (కోట్లలో) |
|---|---|
| 2015-16 | 15.86 |
| 2016-17 | 31.67 |
| 2017-18 | 60.04 |
| 2018-19 | 36.55 |
| 2019-20 | 42.90 |
| 2020-21 | 33.46 |
| 2021-22 | 29.88 |
| 2022-23 | 17.77 |
| 2023-24 | 15.58 |
| మొత్తం | 283.71 |

### ఒకే ఒక్క సిటీ హైదరాబాద్

పచ్చదనం పెంపులో హైదరాబాద్‌కు గ్రీన్‌సిటీ అవార్డు దక్కింది. లివింగ్ గ్రీన్‌ఫర్ ఎకనమిక్ రికవరీ అండ్ ఇన్‌క్లూజివ్ గ్రోత్ అవార్డునూ హైదరాబాద్ దక్కించుకుంది. ఏఐపీహెచ్ ఆధ్వర్యంలో దక్షిణ కొరియాలో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డును ప్రదానం చేశారు. భారతదేశం నుంచి ఈ పురస్కారం అందుకొన్న ఒకే ఒక్క సిటీ హైదరాబాద్ కావడం విశేషం. హైదరాబాద్ నగరంలో పచ్చదనం 33.15 చ.కి.మీ నుంచి 81.81 చ.కి.మీ (246 శాతం) పెరిగిందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. హెచ్ఎండీఏ పరిధిలోని 129 ప్రదేశాల్లో 188 ఫారెస్టు బ్లాక్‌లు అభివృద్ధి చేశారని, మొత్తం 1.6 లక్షల ఎకరాల భూమిని పునరుజ్జీవింపజేశారని తెలిపింది.

### తండ్రిలా కాపాడి..

మొక్కలను నాటడమే కాకుండా వాటి సంరక్షణకు సీఎం కేసీఆర్ చర్యలు తీసుకున్నారు. స్థానిక సంస్థల ఆధ్వర్యంలో నాటిన వాటిలో కనీసం 85 శాతం మొక్కలు బతకాలని నిబంధన విధించారు. ఒకవేళ మొక్కలు చనిపోతే ప్రజాప్రతినిధులు, అధికారులను బాధ్యులను చేస్తూ ఆదేశించారు.

### 15 రెట్లు ఎక్కువ

దేశంలో అతిపెద్ద రాష్ట్రాలుగా ఉన్న ఉత్తరప్రదేశ్, గుజరాత్, బీహార్, రాజస్థాన్, పశ్చిమ్ బెంగాల్, మధ్యప్రదేశ్‌లో గడిచిన 9 ఏండ్లలో పరుచుకొన్న పచ్చదనంతో పోలిస్తే, తెలంగాణలో పచ్చదనం విస్తీర్ణం 15 రెట్లు ఎక్కువ.

### హరితహారం సమగ్ర స్వరూపం

ప్రారంభం : **2015**
లక్ష్యం : ఆకుపచ్చ తెలంగాణ
9 ఏండ్లలో నాటిన మొక్కలు : **283.71** కోట్లు
చేసిన వ్యయం : రూ.**10,822**
ఫలితం విలువ : రూ.**211** లక్షల కోట్లు

### అమెజాన్‌లోకన్నా తెలంగాణలో మిన్న

బ్రెజిల్‌లో అమెజాన్ అడవుల పునరుద్ధరణ కోసం 7.3 కోట్ల మొక్కలను ఆరేండ్లలో నాటేందుకు కార్యాచరణ అమలు చేస్తున్నారు. అదే తెలంగాణలో తొమ్మిదేండ్లలోనే 283.71 కోట్ల మొక్కలను నాటారు. ఈ లెక్కన అమెజాన్‌లో ఒక్క ఏడాదిలో కోటి మొక్కలను నాటుతుండగా, తెలంగాణలో ఏటా 32 కోట్ల మొక్కలను నాటారు.

### మొక్కల పెంపకానికి గ్రీన్ ఫండ్

హరితహారం కోసం బడ్జెట్ కేటాయింపులతోపాటు హరితనిధిని ఏర్పాటు చేశారు. దీనికి ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు తోడ్పాటునందిస్తున్నారు. షాపులకు కొత్త లైసెన్సులు, రెన్యువల్, విద్యార్థుల అడ్మిషన్ సమయంలో హరితనిధికి జమ చేస్తున్నారు.

### ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు

- హరితహారంతో తెలంగాణ సాగించిన కృషిని ప్రపంచం ప్రశంసిస్తున్నది. ఐకాసకు చెందిన ఆహార, వ్యవసాయ సంస్థ-అర్బర్డే ఫౌండేషన్ ద్వారా ఇచ్చే 'ట్రీ సిటీ ఆఫ్ ది వరల్డ్' గుర్తింపును హైదరాబాద్ నగరం 2020లో, 2021లో సాధించింది. హరితహారం ప్రపంచంలో మూడో అతిపెద్ద మానవ ప్రయత్నంగా నిలిచింది.
- నీతి ఆయోగ్ సమీకృతాభివృద్ధి లక్ష్యాల సూచీల్లో, (2020-21) అటవీకరణలో రాష్ట్రం మొదటిస్థానంలో నిలిచింది.
- దక్షిణ కొరియా కేంద్రంగా పనిచేసే ఉద్యానవన ఉత్పత్తిదారుల అంతర్జాతీయ సంఘం (ఏఐపీహెచ్) హైదరాబాద్ నగరానికి 2022లో గ్రీన్‌సిటీ అవార్డును ఇచ్చింది. హైదరాబాద్ అత్యధిక జీవవైవిధ్యం గల నగరంగా గుర్తింపు పొందింది.


### ఎక్కడెక్కడ పెంచారు?

గ్రామం, పట్టణం, నగరం, రోడ్డు, కుంట, చెరువు, నది ఇలా.. ఎక్కడ అనువైన స్థలం ఉంటే అక్కడ మొక్కలు పెంచారు.

### ఫారెస్ట్ ఆఫ్ ఇండియా ఏమన్నదంటే..

తెలంగాణలో గ్రీన్ కవర్ 18 శాతం నుంచి 31.6 శాతానికి పెరిగింది. 2015లో గ్రీన్ కవర్ 19,854 చదరపు కిలోమీటర్లు ఉండగా, 2021 నాటికి అది 21,214 చ.కి.మీకు పెరిగింది. బీజేపీ, కాంగ్రెస్‌పాలిత రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రం ఎంతో ముందున్నదని ఫారెస్ట్ ఆఫ్ ఇండియా ప్రకటించింది.





■ యార్కర్

## కాంగ్రెసోళ్ల కన్ను మంచిదిగాదు!



**ఓ పిల్లా** జెప్పన పొయ్యి
ఆ బుగ్గలు బంజెయ్..
నల్లా గూడ బందువెట్టు
ఆ ధరణి పాస్‌బుక్కు బీర్వ బట్టలల్ల కుక్కు
కేసీఆర్ కిట్టు కండ్లవడకుండ దాసిపెట్టు
కల్యాణలచ్చిమి చెక్కు తీస్కునేటప్పుడు
దిగిన ఫొటో గిట్ల ఓరకువెట్టు
ముసల్దానా పింఛిన్ పైసలు
గట్ల చేతుల పట్టుకొని తిర్గకు
ఓ అయ్యా నువ్వు ఆ అడ్ల మీద
జోర సంచులు గప్పు

ఏమైందమ్మా గంతగానం ఆగమైతున్నవ్?
ఏం లేదు బిడ్డా..
గా కాంగ్రెసోళ్లు
ఎలచ్చన్ పచారానికొత్తున్రు
ఆల్ల కండ్లగిట్ల పడితే..
మనకచ్చేటియన్ని గంగల కల్తయ్

గంత పాపాత్ములానే ఆల్లు..
నీకేమెరుకనే ఆల్లు గురించి
అరవై ఏండ్లు అరిగోస పెట్టింది ఆల్లే
కరెంటు ఇయ్యకపోదురు
మోటర్లు కాల్తుండే..
టాన్స్‌పారాలు పేల్తుండే..
పింఛిన్ బల్మీటికి 200 ఇద్దురు
ఏమిచ్చినా సగం ఆల్ల జేబులకే పోతుండే
ఇగ నీల్ల గోసైతే చెప్పనేరాదు బిడ్డా..
ఆనింటికి గుడ ఆడు నీల్లిచ్చుకునేది గాదు!
ఏ ఊల్ల జూసినా, ఏ గల్లీల జూసినా..
బిందెల జాతరే అనుకో!!
అటు కరెంటు లేక.. ఇటు నీల్లు రాక..
శేన్లన్నీ బీడుగనే ఉండేటియి

ఇప్పుడు కేసీఆర్ దయతోని నీల్లచ్చినయ్
ధరణి అచ్చినాంక భూమి మన పేరునెక్కింది
పంటపంటకూ పైసలత్తున్నయ్
ఏ సావుకారి గడప తొక్కే పని లేకుండైంది

సార్ పుణ్యమాని జరంత తెల్లవడ్డం బిడ్డ
ఆ కాంగ్రెసోల్ల నజర్ మంచిది కాదు
రైతుబంధు పైసలు ఆపాలని లొల్లి పెడ్తున్నరట
నిన్న టీవీల జూసిన
ఇయ్యాల రైతుబంధు ఆపమన్నరు..
రేపు నీల్లు.. కరెంటు.. కేసీఆర్ కిట్లు..
ఎవ్వి ఇయ్యొద్దంటరు
గందుకే ఆల్ల కండ్లు పడకుండా
అన్ని దాసిపెట్టమన్న
లేకపోతే మల్లా మన బతుకు..
కాంగ్రెస్ లెక్కనే అయితది బిడ్డ!!

-రాజు అతికం
94400 12834


# ఒక్క ఓటు.. మారుస్తుంది ఫేటు

**బ్యాలెట్ వార్‌లో ప్రతి ఓటూ కీలకమే**

**అతి తక్కువ మెజారిటీతో గెలిచినవారెందరో**

ఒక్క ఓటుతోనే అమెరికాలో ఇంగ్లిష్ మాతృభాష అయింది. ఒక్క ఓటే ఫ్రాన్స్‌లో ప్రజాపాలనను తెచ్చింది. హిట్లర్ నాజీ సైన్యానికి అధ్యక్షుడు అయ్యింది ఒక్క ఓటుతోనే. అంతెందుకు వాజపేయి సర్కార్ తలకిందులైంది ఆ ఒక్క ఓటుతోనే.

ఓటు ఎంత విలువైందో తెలిపే సినిమా డైలాగ్ ఇది. సినిమా డైలాగే కదా! అని మీరు తేలిగ్గా తీసిపారేయొచ్చు. కానీ ఓటమి అంచులదాకా వెళ్లి బయటపడ్డ నేతలను అడిగితే తెలుస్తుంది.. ఆ డైలాగ్ విలువ.. ఓటు విలువా.



ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు కీలకమే. ఒక్క ఓటే గెలుపోటములను నిర్ణయించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటి తెలంగాణ వరకు గత నాలుగు అసెంబ్లీ ఎన్నికలను పరిశీలిస్తే ఇదే విషయం అవగతం అవుతున్నది. 2 వేలలోపు ఓట్ల మెజారిటీతో అనేకమంది గెలుపొందారు. 2004లో నలుగురు, 2009లో 13 మంది, 2014లో ముగ్గురు, 2018లో ఆరుగురు స్వల్ప తేడాతో ఓటమిని తప్పించుకున్నారు. తన సమీప ప్రత్యర్థిపై 78 ఓట్ల ఆధిక్యంతో కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి గెలుపొందారు. ఈ రెండు దశాబ్దాల రికార్డులను పరిశీలిస్తే ఇదే అత్యల్ప మెజారిటీ కావడం గమనార్హం. పోలింగ్ బూత్‌కు ఒకటి రెండు ఓట్ల తేడా వచ్చినా ఫలితం తారుమారు అవుతుంది. ఎన్నికల్లో పోల్ మేనేజ్‌మెంట్ చాలా ముఖ్యమైనదని చెప్పడానికి ఇదే నిదర్శనం. ఓటు విలువ తెలుసు కాబట్టే ఈసీతోపాటు అన్ని పార్టీలూ ఓటర్లను పోలింగ్ బూత్‌కు రప్పించి పోలింగ్ శాతాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నాయి.

**2 వేలలోపు ఓట్ల ఆధిక్యంతో గెలిచిన వారు**

| సంవత్సరం | సంఖ్య |
|---|---|
| 2004 | 4 |
| 2009 | 13 |
| 2014 | 3 |
| 2018 | 6 |

| నియోజకవర్గం | విజేత | ఓట్లు | సమీప ప్రత్యర్థి | ఓట్లు | ఆధిక్యం |
|---|---|---|---|---|---|
| **2004లో..** | | | | | |
| మంచిర్యాల | దివాకర్‌రావు (కాంగ్రెస్) | 60,530 | హన్మంతరావు (టీడీపీ) | 60,364 | 166 |
| ముషీరాబాద్ | నాయిని నర్సింహారెడ్డి (టీఆర్ఎస్) | 53,553 | కే లక్ష్మణ్ (బీజేపీ) | 53,313 | 240 |
| **2009లో..** | | | | | |
| సిరిసిల్ల | కేటీఆర్ (టీఆర్ఎస్) | 36,783 | కేకే మహేందర్‌రెడ్డి (ఇండిపెండెంట్) | 36,612 | 171 |
| ముథోల్ | వేణుగోపాలాచారి (టీడీపీ) | 45,019 | జి.విఠల్‌రెడ్డి (పీఆర్పీ) | 44,836 | 183 |
| జనగామ | పొన్నాల లక్ష్మయ్య (కాంగ్రెస్) | 61,218 | కొమ్మూరి ప్రతాప్ రెడ్డి (టీఆర్ఎస్) | 60,982 | 236 |
| పినపాక | కాంతారావు (కాంగ్రెస్) | 40,028 | వెంకటేశ్వర్లు (సీపీఐ) | 39,679 | 349 |
| కల్వకుర్తి | జైపాల్ యాదవ్ (టీడీపీ) | 56,990 | ఎడ్మ కిష్టారెడ్డి (కాంగ్రెస్) | 56,393 | 597 |
| **2014లో..** | | | | | |
| కల్వకుర్తి | వంశీచంద్ రెడ్డి (కాంగ్రెస్) | 42782 | ఆచారి టీ (బీజేపీ) | 42,704 | 78 |
| చేవెళ్ల | కాలె యాదయ్య (కాంగ్రెస్) | 64,182 | కేఎస్ రత్నం (టీఆర్ఎస్) | 63,401 | 781 |
| జహీరాబాద్ | గీతారెడ్డి (కాంగ్రెస్) | 57,558 | కే.మాణిక్ రావు (టీఆర్ఎస్) | 56,716 | 842 |
| **2018లో..** | | | | | |
| ఆసిఫాబాద్ | ఆత్రం సక్కు (కాంగ్రెస్) | 65,788 | కోవ లక్ష్మి (టీఆర్ఎస్) | 65,617 | 171 |
| ఇబ్రహీంపట్నం | ఎం.కిషన్ రెడ్డి (టీఆర్ఎస్) | 72,581 | మల్‌రెడ్డి రంగారెడ్డి (బీఎస్పీ) | 72,205 | 376 |
| ధర్మపురి | కొప్పుల ఈశ్వర్ (టీఆర్ఎస్) | 70,579 | ఎ.లక్ష్మణ్ కుమార్ (కాంగ్రెస్) | 70,138 | 441 |
| కోదాడ | మల్లయ్య యాదవ్ (టీఆర్ఎస్) | 89,115 | ఎన్.పద్మావతి (కాంగ్రెస్) | 88,359 | 756 |